శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# ఘనంగా జరిగిన అమ్మవారి జయంతి వేడుకలు



కావలి, మే 18 ప్రభాతవార్త కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలు ఎంతో వైభవంగా, ఘనంగా శనివారం జరిగాయి. స్థానిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహికంగా లక్ష మల్లెలార్చన చేశారు. ఆలయ పూజారి సుబ్బు స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల చేత పూజలు చేయించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.



అమ్మవారి ప్రత్యేక అలంకారాన్ని భక్తులు దర్శించుకొని తరించారు. భక్తులందరికి తీర్థప్రసాదాలతో పాటు భోజన వసతి కల్పించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి పూజలు చేశారు. ఈ వేడుకలలో ఆలయ నిర్వాహకులతో పాటు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన కావలి 26వ వార్డు టిడిపి నాయకులు



**కావలి రూరల్, మే 18 ప్రభాతవార్త** ఇటీవల జరిగిన ఎన్నికలలో కావలి నియోజకవర్గ ఎన్డీఎ కూటమి టిడిపి అభ్యర్ధి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి)విజయం సాధించబోతున్నారని కావలి పట్టణ 26వ వార్డు టిడిపి నాయకులు తెలిపారు. 26వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో ఆ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం కావ్య నివాసంలో కృష్ణారెడ్డిని కలిసి దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంగినేని వెంకటేశ్వర్లనాయుడు మాట్లాడుతూ కావ్య కృష్ణారెడ్డి విజయం సాధించి కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో పయనింపజేస్తారనితెలిపారు. 26వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న కారు- ముగ్గురికి పరిస్థితి విషమం



**కొడవలూరు మే 18 ప్రభాతవార్త :** హఠాత్తుగా ఆగిన లారీని ఢీకొన్న కారు... నలుగురికి తీవ్ర గాయాలు, ముగ్గురికి పరిస్థితి విషమం... క్షతగాత్రులంతా బాపట్ల జిల్లా చెందిన వాసులు, మానవత్వం చాటుకున్న వైద్య విద్యార్థిని సుకన్న. కొడవలూరు మండలం, టపాతోపు వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాధం చోటు చేసుకొంది. ఈ ప్రమాదం ముందు వెళుతున్న లారీ హఠాత్తుగా ఆగటంతో, వెనుక వస్తున్న కారు ఢీకొనడం జరిగిందని కోడవలూరు పోలీసుల ఇచ్చిన వివరాలు మేరకు బాపట్ల జిల్లా పిట్టల వారిపాలెంకు చెందిన 8మంది మారుతి ఎర్టిగా కారులో బ్రహ్మంగారి మఠం, ఒంటి మిట్టా రామాలయాలను దర్శించుకొని తిరిగి స్వాగ్రామానికి వెళుతుండగా, టపాతోపు క్రాస్‌రొడ్డు వద్ద కారు వేగంగా వస్తుండగా, ముందు వెళుతున్న లారీ హఠాత్తుగా ఆగి రోడ్డు పక్కన ఆపేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయంలో వెనుక వస్తున్న కారు వేగం అదుపు కాక, లారీ వెనుక భాగాన ఢీకొంది. ఈ ప్రమాధంలో కారులో ఉన్న అట్ల ఏడుకొండల రెడ్డి, గుడివాడ దుర్గారావు, అన్నం కోదండరామిరెడ్డి, అసోదియా మల్లారెడ్డిలకు తీవ్రగాయాలయ్యాయి, మల్లారెడ్డి పరిస్థితి కాస్త మెరుగా ఉందని, మిగిలిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో, వెంటిలేటర్‌పై అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కారులో ఉన్న మరో నలుగురు సురక్షతంగా బయట పడ్డారు. వీరంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడం, బాగా పరిచయస్తులు కావడంతో ప్రత్యేక కారులో దైవ దర్శనానికి బయలు దేరినట్లు బాదితులు తెలిపారు.

మానవత్వం చాటుకొన్న వైద్య విద్యార్థిని: ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళుతున్న వైద్య విద్యార్థిని సుకన్య మానవత్వం చాటుకున్నరు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కారులో ఉన్న ప్రమాద భాదితులను స్థానికుల సహాయంతో కారులో నుండి వెలికి తీయడంతో పాటు వారందరిని ఆమె ప్రథమ చికిత్స అందిచారు. అంతేకాక 108 వాహనానికి సమాచారం ఇచ్చి వారి వైద్యం నిమిత్తం హాస్పెటల్‌కు తరలించడంలో చోరవ చూపారు. అర్ధరాత్రి అమె చూపిన చోరవ భాధ్యతల పట్ల స్థానికులు నివ్వెర పోయారు. .

## పోస్టల్ బ్యాలెట్ కవర్లను స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచి సీలు



నెల్లూరు అర్బన్, మే 18, ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి పోస్ట్‌లో వచ్చిన పోస్టల్ బ్యాలెట్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచి సీలు వేశారు. శనివారం పోస్ట్‌లో వచ్చిన పోస్టల్ బ్యాలెట్ కవర్లను పోస్టల్ సిబ్బంది కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్‌కు అందజేసారు. ఈ పోస్టల్ బ్యాలెట్‌లను ట్రంక్ పెట్టెలో భద్రపరిచి సీలు వేశారు. అనంతరం స్ట్రాంగ్ రూములో బాక్సులను ఉంచి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌కు తాళాలు వేసి సీలు వేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ బాపిరెడ్డి, వైఎస్ఆర్సిపి ప్రతినిధి సుబ్బారాయుడు, టిడిపి ప్రతినిధి కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



కోవూరు, మే 18 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో పాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

# తల్లీ, కుమార్తెపై ఉన్మాది దాడి ఘటనపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విచారణ



**నెల్లూరు టౌన్, మే 18, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరులో ఓ ఉన్మాది తల్లి కుమార్తెలపై జరిపిన దాడిలో గాయపడి నెల్లూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి శనివారం హుటాహుటీన నెల్లూరు చేరుకున్నారు. శనివారం బాధితులు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆమె కోరారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాల బాధితులను ఆదుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. నిందితుడిని త్వరలో పట్టుకుని కఠినంగా శిక్షపడేలా పోలీసులు చర్యలు తీసుకుంటారని అన్నారు. అనంతరం ఆమె జిల్లా కేంద్రమైన నెల్లూరులోని వన్‌స్టాఫ్ సెంటర్ సఖిను సందర్శించారు. సఖి సిబ్బంది దిశ ప్రొటెక్షన్ సంస్థ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు. పూల మొక్క కుండి అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మహిళలపై దాడులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనపై అర్ధరాత్రి తాను జిల్లా ఎస్పీతో మాట్లాడి నిందితుడిని త్వరగా పట్టుకోవాలని కోరినట్లు చెప్పారు. నిందితుడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారని సాధ్యమైనంత త్వరలో పట్టుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. తల్లి, కూతుర్లపై ఉన్మాది దాడి జరపడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఉన్మాదులు సమాజంలో ఉండటం ప్రమా దకరమని, వీళ్లైతే ఉరిశిక్ష లేదా జీవితాంతం జైలు జీవితం ఉండేలా చర్యలు తీసుకోవడం సరైన చర్య అని అన్నారు. గత కొంత కాలంగా యువతిని ప్రేమిస్తున్నానంటూ వేదింపులకు గురి చేస్తూ పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తెస్తుండటంతో దీన్ని నిరాకరించినందున శుక్రవారం యువతి, యువతి తల్లిపై దాడికి పాల్పడ్డాడని ఇది ఆటవిక చర్యగా ఆమె పేర్కొన్నారు. బాధితులైన తల్లి, కూతుర్లను ఆసుపత్రికి తరలించి, ప్రభుత్వం సాయంతో చికిత్స అందిస్తున్నామని, ప్రభుత్వ ఖర్చుతోనే మెరుగైన వైద్య సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఉన్మాది వల్ల ఇరువురికి ప్రాణహాని ఉండటంతో చికిత్స అనంతరం మహిళా ప్రాంగణంలోని సంరక్షణ కేంద్రానికి తరలించడం జరుగుతుందన్నారు. ప్రాణ భయంతో తల్లి, కూతురు ఉన్నారు. వారికి పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాతే మహిళపై దాడులు పెరిగాయని, ఈ వరుస సంఘటనపై మహిళా కమీషన్ చర్యలు చేపట్టకుండా ఈసీ ఆంక్షలు విధించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఆమె వన్ స్టాప్ సెంటర్‌లో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వన్‌స్టాప్ సెంటర్‌లో శాఖాపరమైన దస్త్రాలను పరిశీలించారు. ఆమె వెంట వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ షేక్ షహనాజ్, సిబ్బంది కమల, డి.ప్రగతి, దిశ ప్రొటెక్షన్ ప్రతినిధులు ఎం.విమల, ఎస్.విజయ నిర్మల, సీహెచ్ సులోచన, ఏ.సుప్రియ, జి.రాజ్యలక్ష్మి, కీర్తి ఉన్నారు.

## 22న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన

**నెల్లూరు అర్బన్, మే 18, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈనెల 22న జిల్లా పర్యటనకు విచ్చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్శిటీ స్నాతకోత్సవ వేడుకల్లో గవర్నర్ పాల్గొంటారు. ఈ నెల 22వ తేది ఉదయం 9.45 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 10.40 గంటలకు నెల్లూరు పోలీసు పేరెడ్ మైదానానికి గవర్నర్ చేరుకుంటారు. ఉదయం 11.30 గంటలకు విక్రమ సింహపురి యూనివర్సిటీలో నిర్వహించే స్నాతకోత్సవ వేడుకల్లో గవర్నర్ పాల్గొంటారు. మధ్యాహ్నం 12.55 గంటల వరకు విక్రమ సింహపురి యూనివర్శిటి స్నాతకోత్సవ వేడుకల్లో గవర్నర్ పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5.35 గంటలకు పోలీసు పేరేడు మైదానం నుంచి హెలికాప్టర్‌లో బయ లుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

# కావలి కనకపట్నం కావ్య కృష్ణారెడ్డితోనే సాధ్యమౌతుంది !



**కావలి, మే 18 ప్రభాతవార్త** బ్రహ్మంగారు చెప్పిన కావలి కనకపట్నం టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డితోనే సాధ్యమవుతుందని కాపు సోదరులు తెలిపారు. శనివారం ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి ముసునూరులోని టిడిపి కార్యాలయానికి పట్టణంలోని కాపు సోదరులు భారీగా తరలివెళ్లారు. కావ్య కృష్ణారెడ్డిని దుశ్శాలువలతో సత్కరించి పూలబొకెలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కాపు నేతలు మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో కావ్య కృష్ణారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కావలిలో కాపులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడమే గాక మహిళలపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. చిన్న సమస్యను పరిష్కరించలేని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కాపు నేత సూరిశెట్టి సురేష్ చావుకు కారణమయ్యాడని దుయ్యబట్టారు. రాజకీయంగా, పదవులు కట్టబెట్టడంలో కాపులకు ఎటువంటి ప్రాధాన్యత కల్పించలేదన్నారు. ఎన్నో అవమానాలను, దాడులను, దౌర్జన్యాలను ఎదుర్కొన్న కాపులంతా ఏకమై తెలుగు దేశం పార్టీని ఈసారి గెలిపించుకునేందుకు కృషి చేశామన్నారు. కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యే అయితే పడకేసిన అభివృద్ది పరుగులు తీస్తుందన్నారు. అనంతరం కావ్య మాట్లాడారు. తనను గెలిపించేందుకు కాపులు విశేషంగా కృషి చేశారన్నారు. కాపుల అభ్యున్నతికి పాటుపడతామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కావలిలో కాపు భవనాన్ని నిర్మిస్తానన్నారు. కాపు సంక్షేమ నిధికి 25 లక్షలు అందజేస్తానన్నారు. కావలిలో కావ్య వున్నంత వరకు కాపులకు ఎటువంటి బెంగ అవసరం లేదన్నారు. కక్షలు, కార్పణ్యాల కోసం రాజకీయాల్లోకి రాలేదన్నారు. సేవ చేయడానికే వచ్చానన్నారు. కావలిని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. కావలిని కాపాడుకోవడం కోసం, తన గెలుపు కోసం కృషి చేసిన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికి పేరుపేరున ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. కావలి మాజీ ఎయంసి ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, టిడిపి సీనియర్ నేత మలిశెట్టి వెంకటేశ్వర్లు, తదితర కాపు నేతల నాయకత్వంలో భారీగా కాపు సోదరులు తరలివచ్చి కావ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# నాగరాజుని ఉరితీయాలి



నెల్లూరు, మే 18, ప్రభాతవార్త - వైద్యం ప్రేమ పేరుతో వెంటపడి వేధించి పెళ్లికి ఒప్పుకోలేదనే కారణంతో తల్లీ, కూతుళ్లపై హత్యాయత్నం చేసిన క్రూరుడు నాగరాజుని సమాజంలో తిరగనీయకూడదని, అలాంటి వ్యక్తికి ఉరిశిక్ష పడాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అన్నారు. ప్రకాశం జిల్లా పామూరు మండలం కొత్తపల్లికి చెందిన బంధువు నాగరాజు తనను ప్రేమించలేదని కోపంతో శుక్రవారం కొబ్బరి బొండాలు నరికే కత్తితో వింజమూరు వైశ్యబజారుకు చెందిన సంక్రాంతి పూజిత, ఆమె తల్లి కాంతమ్మపై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. దాడిలో తీవ్రంగా గాయపడి నెల్లూరులోని ఎనెల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పూజితను, ఆమె తల్లి కాంతమ్మను శనివారం మహిళా కమిషన్ రాష్ట్ర చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పరామర్శించారు. బాదితులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పూజితకి తండ్రి లేరన్నారు. తల్లి కూడా ఒక చేయికి దివ్యాంగత్వం (వికలాంగురాలు) ఉందన్నారు. ఒంటరిగా బిడ్డతో తల్లి వింజమూరులో నివసిస్తున్నారన్నారు. అయితే పూజిత చదువు కోసం నాగరాజు వద్ద కాంతమ్మ అప్పు చేశారన్నారు. అప్పుకు వడ్డీ చెల్లించారని, అసల్లో కూడా కొంత నగదు ఇచ్చారన్నారు. త్వరలోనే మిగతా నగదు ఇస్తామని చెప్పారన్నారు. అయితే ఇదే అదునుగా తీసుకున్న నాగరాజు తనకు పూజితను ఇచ్చి పెళ్లి చేయాలని కాంతమ్మపై ఒత్తిడి తెచ్చారన్నారు. కాంతమ్మ ఒప్పుకోలేదన్నారు. పూజిత కూడా పెళ్లికి ఒప్పుకోకపోవడంతో ఒంటరిగా ఉంటున్న వారిని ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో కత్తితో దాడి చేశాడన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని ఇరుగు, పొరుగువారు స్థానిక ఆసుపత్రిలో వైద్యం కోసం చేర్పించారన్నారు. విషయం తెలిసిన వెంటనే తాను ఎస్పీతో మాట్లాడానన్నారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించాలని సూచించారన్నారు. ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం చేయాలని ఆసుపత్రి వారికి ఆదేశాలిచ్చామన్నారు. బాధితులు కోలుకునే వరకు అండగా ఉండి తర్వాత వన్‌స్టాప్ సెంటర్‌లో వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. అనంతరం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా ప్రాంగణంలో ఉంచి వారికి పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామన్నారు. తాను ఎస్పీతో మాట్లాడానని నిందితుడి నాగరాజుని 24 గంటల్లో పట్టుకుంటారన్నారు.

**బాధితురాలిని ఆర్థికంగా ఆదుకుంటాం..** దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుని ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేసామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వెంకటలక్ష్మి అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. సహజంగా ఇలాంటి ఉన్మాదుల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సమాచారం ఇస్తే పోలీసులు బాధితులను కాపాడతారన్నారు. అనంతరం దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణంలో ఉన్న వన్‌స్టాఫ్ సఖి సెంటర్‌ను సందర్శించారు. అక్కడ రికార్డులు పరిశీలించారు. వన్ స్టాప్ సఖి సెంటర్ ద్వారా నిరాదరణకు గురైన బాలికల, మహిళల సమస్యలన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి మంచి జీవితం అందేలా సహకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి పల్లెం విమల, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయనిర్మల, రాజ్యలక్ష్మి, అధికార ప్రతినిధి సుప్రియలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ పెనుశిలలక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు




## నేడు గోనుపల్లిలో నుండి పల్లకిలో కోనకు శ్రీవారు



**పెంచలకోన(రాపూరు),మే18ప్రభాతవార్త** దక్షిణ భారతదేశంలో ప్రముఖ వైష్ణవాలయాలలో ఒకటిగా పేరుగాంచటంతో పాటు,నవనారసింహ క్షేత్రలలో ఒకటిగా వున్న పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైశాఖ శుద్ధ ఏకాదశిఆదివారం నుండి ప్రారంబం కానున్నాయి. ఇందులో బాగంగా తొలిరోజు స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులుగోనుపల్లిలోని స్వామి వారి ఆలయం నుండి పల్లకిలో కాలి నడకన బోయిలు గోవింద నామస్మరణలతో స్వామివారిని పెంచలకోనకు తీసుకువస్తారు. ఈ సందర్భంగా గోనుపల్లిలో పండుగ వాతవరణం నెలకొంటోంది. పల్లకీలోబ్రహ్మోత్సవాలకు కోనకు వెలుతున్న స్వామి వారికి గ్రామంలో భక్తుఉ వారి నివాసల ముందు టెంకాయిమట్టలతోపందిరులు వేసి స్వామి వారికి పండ్లు,టెంకాయిలు సమర్పిచారు. తమ ఇంటి అల్లుడైన స్వామికి గిరిజనులు గిరిజనుల సాంప్రదాయం ప్రకారం అడవి దుంపలు,తేనే,అరినారమొలతాడు వంటివి నైవేద్యంగా సమర్పిస్తారు.స్వామి వారు తొలిగా గోనుపల్లిలోని గొల్ల బోయిన స్వామి వారి ఆలయం వద్దకు చేరుకోని ఆయనకు తోలి దర్శనం ఇస్తారు.అనంతరం కోనకు చేరుకున్న ఉత్సవ మూర్తులకు అలయ అధికారులు,స్వాములు ముఖద్వారం వద్ద స్వాగతం పలుకుతారు.ఈ సందర్భంగా మద్యాహ్నం 12 గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం). మండపమునకు ప్రత్యేక పుష్పాలంకరణ,ఉత్సవ మూర్తలకు పట్టు వస్త్రాల సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం5 గంటలకు స్వామి వారి మూలమూర్తులకు పట్టువస్త్రముల సమర్పణ, 5.30కి పూలాంగి సేవ, సాయంత్రం 6 గంటలకు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వేదపండితులు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహిస్తారు.

## వింజమూరులో తల్లీ కూతురులపై దాడి ఘటనపై మహిళా కమిషన్ ఖండన



**వింజమూరు, మే 18, ప్రభాతవార్త :** నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిని, తల్లిని మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనపై జిల్లా ఎస్పీతో మాట్లాడడం జరిగిందని వింజ మూరులో తల్లి కూతుర్ల పై దాడి దారుణం అని తెలిపారు. కొంతకాలంగా యువతిని ప్రేమిస్తున్నానంటూ వేధింపులకు పాల్పడుతున్న నాగరాజు శుక్రవారం యువతి, యువతి తల్లి పై దాడి చేయడం జరిగిందన్నారు. తల్లి కూతుర్లను ఆసుపత్రికి తరలించి ప్రభుత్వం సాయంత చికిత్స అందిస్తున్నాం, ప్రాణభయంతో తల్లి కూతుర్లు ఉన్నారు. వారికి భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పరారీలో ఉన్న నిందితుడిని త్వరగా పట్టుకోవాలని, శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీకి సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో వచ్చిన తర్వాతే మహిళపై దాడులు పెరిగాయి. ఈ వరుస సంఘటనపై మహిళా కమిషన్ చర్యలు చేపట్టకుండా ఈసీ ఆంక్షలు విధించడం సరికాదన్నారు. బాధితులకు మహిళా కమిషన్, ప్రభుత్వం అండగా ఉంటుంది రక్షణ కల్పిస్తుంది. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, అనంతరం ప్రభుత్వం షెల్టర్ హోమ్‌కు తరలించాలని అధికారులకు సూచించారు.

## బిఎల్‌వోలకు న్యాయం చేస్తా ...ఆర్‌ఓ



**వరికుంటపాడు,మే18,ప్రభాతవార్త :** ఎన్నికల విధుల్లో పాల్గొన్న బిఎల్‌వోలకు తప్పని సరిగా న్యాయం చేస్తానని ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ అన్నారు.శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో శుక్రవారం ప్రభాతవార్త లో ప్రచురణ అయిన ఎన్నికల నిధుల కోసం బిఎల్‌వోల నిరసన లనే కథనం పై ఎంపిడిఓ ,బిఎల్‌వోలను విచారించారు.ఎన్నికల సమయంలో బూత్ లలో ఏర్పాట్లకు తమ సొంత నిధులను వెచ్చించామనీ కానీ ప్రభుత్వం అందించే నిధులు తమకు పూర్తి స్థాయిలో అందలేదని బిఎల్‌వోలు తెలిపారు.కాబట్టి తమకు న్యాయం చేయాలనీ ఆర్ఓ ను బిఎల్‌వోలు కోరారు.ఖర్చు ఎంత పెట్టారో వాటి వివరాలను లిఖితపూర్వకంగా నివేదికలు సేకరించారు .వాటిని పరిశీలించి బీఎల్వోలతో పాటు ఇతర సిబ్బందికి సైతం ఎన్నికల కమిషన్ నుంచి విడుదలైన నగదును అందేలా చూస్తానని హామి ఇచ్చారు.ఆయన వెంట రీసర్వే డీటీ నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ....

**వరికుంటపాడు, మే18, ప్రభాతవార్త:** మనుషులు,పశువులకు అందే ఎత్తులో ,ప్రధాన రహదారి పై విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అర్థం కాక ,ప్రతి క్షణం భయం గుప్పిట్లో ఉండాల్సి న పరిస్థితి మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలోని బిసి కాలనీ వాసుల పరిస్థితి ...బీసీ కాలనీ వద్ద ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ బీసీ కాలనీ వద్ద ప్రధాన రోడ్డు ప్రక్కనే చాలా క్రిందకు పెట్టడం వలన అటుగా వెళ్ళు వారికి చేతికి అందే ఎత్తులో ఉండడం ,జీవాలు కూడా నిత్యం అటుగానే వెళ్తుంటాయి.ట్రాన్స్ ఫార్మర్ సంబంధించిన ఫీజులు కూడా చాలా క్రిందకు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుదనే భయం ప్రజలల్లో నెలకొంది.కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఆ ట్రాన్స్ ఫార్మర్ ను ఎత్తుకు పెంచాలనీ కాలనీ వాసులు కోరుతున్నారు.



## గ్రంధాలయంలో చిత్రలేఖనం పోటీలు



**ఉలవపాడు, మే 18, ప్రభాతవార్త** : ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో శనివారం విద్యార్థినీ, విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులలో భాగంగా నీతి కథలు, వివిధ రకాల విజ్ఞాన దయాకమైన పుస్తకాలు చదివించిన అనంతరం చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. పిల్లల సృజనాత్మకతను తెలియజేసే కళానైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా వారి వారి ప్రతిభను గుర్తించే విధంగా ఉండడానికి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంధాలయ అధికారి దాసరి కోటేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి వారానికి ఒక సారి బహుమతులు అందజేస్తామని గ్రంధపాలకుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి

కావలి రూరల్, మే 18 ప్రభాతవార్త లోక్‌అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలని కావలి లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు,పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేకుండా అప్పీల్ లేని అంతిమ తీర్పును లోక్‌అదాలత్‌లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావలి సబ్‌కోర్టు ఆవరణలో న్యాయమూర్తుల ఆధ్వర్యంలో రాజీ లు ద్వారా పరిష్కార మార్గం దొరుకుతుందని తెలిపారు.ఉచిత న్యాయ సల హాలు ,న్యాయ సహాయం నిరుపేదలకు అందజేస్తారని తెలిపారు.స త్వర న్యాయం కొరకుకక్షిదారులు,నిరుపేదలు దీనినివినియోగించుకోవాలని కోరారు.



## వైభవంగా ఉత్సవాలు ప్రారంభం



**కోవూరు, మే 18 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## ఉలవపాడులో అన్నదానం

ఉలవపాడు, మే 18 ,ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామంలోని కొత్తూరులో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామున నుండి వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. రాత్రికి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఆ కార్యక్రమం చూడటానికి పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# కందుకూరులో గెలుపెవరిదో..?



**ఉలవపాడు, మే18, ప్రభాతవార్త :** టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ గెలుపుపై ధీమాతో ఉన్నారు. కనిష్టంగా ఐదువేలకు తగ్గకుండా మెజార్టీ వస్తుందని ఇరు పార్టీల నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. కందుకూరు రూరల్, లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో ఆదిక్యత మెజార్టీ వస్తుందని, ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో బ్యాలెన్స్ అవుతుందని టీడీపీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. రైతులు, మహిళలు, వృద్దులు అన్ని వర్గాల ఓటర్లు సైకిల్‌ను ఆదరించాలని చెప్పుకుంటున్నారు. 10వేల మెజార్టీ దాటుతుందని ప్రచారం చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే గెలుపు ఖాయమని, మరోసారి ఓటర్లు తమనే ఆదరించాలని వైసీపీ నాయకులు కూడా చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కనపడలేదని చెబుతున్నారు. ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో తమకు మెజార్టీ వస్తుందని, కందుకూరు రూరల్ మండలంలో టీడీపీకి కొంత మెజార్టీ వచ్చినా కందుకూరు టౌన్ బ్యాలెన్స్ అవుతుందని, మిగిలిన మండలాల్లో మెజార్టీ తక్కువగా ఉన్నా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ముఖ్య నేతలు కూడికలు, తీసివేతల్లో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలో 88.96 శాతం పోలింగ్ 2,03567 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ఓటర్లు ఉదయం 6గంటలకే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పురుషులకు ధీటుగా మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉలవపాడు, కృష్ణాపురం, భీమవరం మరికొన్ని కేంద్రాల్లో రాత్రి పొద్దుపోయినప్పటికి ఓటు వేశారు. తొలిసారిగా ఓటు హక్కు పొందిన యువత ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయని ఆశిస్తు న్నారు. తన విజయం ఖాయమని తన గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ మంది మహిళలు తనకు ఓట్లు వేశారని అంటున్నారు. మరో వైపు తెలుగుదేశం అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఈసారి తన గెలుపు ఖాయమని గట్టిగా చెబుతున్నారు. యువత మార్పు కోరుకుని తనకు ఓటు వేశారని స్పష్టం చేసున్నారు. కందుకూరు రూరల్ మండలం నుంచి సైకిల్ మెజార్టీ మొదలవుతుందని పేర్కొంటున్నారు. పెరిగిన పోలింగ్ శాతం టీడీపీ కూటమికి అనుకూలిస్తుందని అంటున్నారు. అయితే ఈ రెండు పార్టీలు డబ్బుతో రాజకీయాలను డబ్బుమయం చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు.

# ఉపాధీ కూలీలకు టెంట్లు ,ఒఆర్‌ఎస్ ఏర్పాటు

**సంగం మే 18 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో ఉపాధీ కూలీలకు శనివారం ఫీల్డ్ అసిస్టెంట్ మధు టెంట్లు ఏర్పాటు చేసి,ఒఆర్‌ఎస్ డ్రింక్‌ను అందించారు.దీంతో ఉపాధీ హామి కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. వేసవి సమయంలో ఇలా టెంట్లు ఏర్పాటు చేసి ఒఆర్‌ఎస్ ఇస్తే పూర్తి స్థాయిలో కూలీలు ఆరోగ్యంగా ఉంటారని కూలీలు వ్యాఖ్యానించారు. అలాగే అరవపాళెం మండలం లోని పలు గ్రామాలలో ఇదే విధంగా అన్నారెడ్డిపాళెం లాగా టెంట్లు, ఒఆర్‌ఎస్‌ప్యాకిట్లు ఏర్పాటు చేయాల్సి న అవసరం ఎంతైనా వుంది.



## పారిశుద్ధ్య కార్మికులకు కమీషనర్ తేనేటి విందు

**బుచ్చి మే 18 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికలు 2024 ప్రక్రియలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం పంచాయితీలో పరిధిలోని 41 పోలింగ్ స్టేషన్ల వద్ద నగర పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది పారిశుద్ధ్యం పరంగా మెరుగైన సేవలు అందించినందుకు, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించు సమయంలో మరియు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద సమర్ధవంతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు,బుచ్చిరెడ్డిపాళెం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పట్టణంలో కూడా పారిశుద్ధ్య సేవలు అందించినందుకు నగర పంచాయితీ కమీషనర్ రమణబాబు సిబ్బందికి తేనేటి విందు ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు.



## పాదచారుల దాహార్తిని తీరుస్తున్న ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ మహిళల సేవలు ప్రశంసనీయం

**కావలి, మే 18 ప్రభాతవార్త :** పట్టణంలోని పాదచారులు, వాహనదారుల దాహార్తి తీరుస్తున్న ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కావలి మహిళా విభాగం చేస్తున్న సేవలు ఎంతైనా ప్రశంసనీయమని ఎన్డీఎ కూటమి కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) తెలిపారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులో మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న చలివేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పులిహార, లడ్డులు, మంచినీరు,మజ్జిగలను కావ్య చేతుల మీదుగా అందజేశారు. నేటి దాత కావలి అర్చక సంఘం అధ్యక్షులు, అలంకార ప్రవీణ, అర్చక సామ్రాట్, అర్చక సేవాతత్పర బిరుదాంకితులు 39వ వార్డు టిడిపి నేత కె.శ్రీనివాసాచార్యులను కావ్య అభినందించారు. ఆయనకు 59వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ అఖండ మెజార్టీతో కావ్య కృష్ణారెడ్డి విజయం సాధిస్తారని, కావలి అభివృద్ధికి తోడ్పడతారని,పేద ప్రజల బాధలు తీరుస్తారని,మంచి పరిపాలన అందించి ప్రజల మన్ననలు పొందుతారని ఆశీర్వదించారు. కావ్య కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైశ్య నేతలు, పట్టణ ప్రముఖులు, మహిళలు పాల్గొన్నారు.



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు టు టౌన్ పరిధిలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



**కావలి, మే 18 ప్రభాతవార్త :** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని కావలి టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు హెచ్చరికలు చేశారు. శనివారం శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలపై కావలి టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంగళరావునగర్, ఇందిరానగర్, తుఫాన్‌నగర్, జంగాల కాలనీ, జనతాపేట సౌత్ పరిసర ప్రాంతాలలో స్పెషల్ పోలీస్ విభాగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. కేసుల్లో ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. సమస్యలు వుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. తగాదాలు లేకుండా అందరు కలిసిమెలిసి సామరస్యంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో స్నేహపూర్వకంగా ప్రశాంత జీవనాన్ని గడపాలని ఆయన కోరారు. పోలీస్ శాఖకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## 50శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు

**కలిగిరి, మే18, ప్రభాతవార్త;** రైతుసోదరులకు 50శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని కలిగిరి మండల వ్యవసాయాదికారి యం.సురేష్‌బాబు ఒ్రపకటనలో తెలిపారు.రైతు సోదరులకు సబ్సిడీతో ప్రభుత్వం పచ్చిరొట్ట విత్తనాలను అందజేయనుందన్నారు.కలిగిరి మండలానికి సంభందించి జీలుగలు 22క్వింటాల్లుప్రభుత్వం నుండి రావడం జరుగుతుందన్నారు.10కేజీల ప్యాంకింగ్ పూర్తి దర రు.880లు ఉంటుందన్నారు.50శాతం సబ్సిడీపోను రైతులకు రు.440లకే ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండలానికి జనుములు116క్వింటాళ్లు మంజూరైనాయన్నారు. 10కేజీల ధర రు.880లు కాగా 50శాతం సబ్సిడీతో రు. 440లకే రైతులు కొనుగోలు చేయవచ్చన్నారు.అదేవిధంగా కలిగిరిమండలానికి సంభందించి 143క్వింటాళ్ల పిల్లిపిసర్లు మంజూరైనాయన్నారు. 8కేజీల ప్యాకెట్ ధర రు.1076లు కాగా 50శాతం సబ్సిడీతో రు.536లకు కొనుగోలు చేసుకోవచ్చన్నారు.ఈనెల 20నుండి రైతు బరోసా కేంద్రాలలో రైతులు ఆన్‌లైన్‌ద్వారా రిజిస్ట్రేషన్ చేయించకొని తమ అమౌంట్‌ను కట్టుకోవలసిందిగా తెలియ జేయడమైందన్నారు.ఈ అవకాశాన్ని ప్రతిచిన్న ,సన్నకారు, మరియు కౌలురైతులు వినియోగించుకోవాలని తీసుకున్న పచ్చిరొట్టవిత్తనాలను తమ పొలాల్లో వేసుకోవాలన్నారు.రైతు బరోసా కేంద్రాలకు వచ్చేరైతులు తమ వెంట ఆదార్, మొబైల్ తీసుకొని రావలసి ఉంటుందని మండల వ్యవసాయాదికారి తెలిపారు.

## పుట్ట మన్నుతో ప్రత్యేక పూజలు

కోవూరు, మే 18 ప్రభాతవార్త : కోవూరు లో ని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో స్వా మివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్థానిక వీరాంజనేయస్వామి దేవస్థానం నుంచి పుట్ట మన్నును తీసుకుని వచ్చి ఆలయ ప్రాం గణంలో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు శని వారం సాయంత్రం అంకురార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## కోవూరు తాలూకా ఎపి హంస నూతన కార్యవర్గం ఏకగ్రీవం



కోవూరు మే 18 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ కోవూరు తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎపి హంస రాష్ట్ర అధ్యక్షులు అరవపాల్ సూచనల మేరకు కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మండపం,కోవూరులో హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు జనరల్ సెక్రటరీ బి. కమల్ కిరణ్ అధ్యక్షతన గౌరవాధ్యక్షులు ఇందిరా సలహాదారులు పరిమళ జిల్లా వైఎస్ ప్రెసిడెంట్స్ మజారుల్లా,జలీల్ అహ్మద్,నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందిఙ ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వసెస్ అసోసియేషన్ కోవూరు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా కె ఆర్‌ఎం బెజర్జీ, తాలూకా సెక్రటరీ ఆసియాబేగం,తాలూకా ట్రెజరర్ గా పఠాన్ అబ్దుల్‌సుకుర్,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా టి రాఘవేంద్ర, పబ్లిసిటి సెక్రటరీ సోలా ఉమా వైఎస్ ప్రెసిడెంట్లు బి సుమతి, జి కామాక్షి ,వర కుమార్,ఎస్ రాజేంద్రప్రసాద్‌రావు, జి .మాదవి మహిళా సెక్రటరీ కె .వి రమణమ్మ,జాయింట్ సెక్రటరీలుగా రమేష్,లక్ష్మీ జె .షీలా, వింధ్యాళి సుకన్యలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏపి హంస నెల్లూరు జిల్లా అధ్యక్షులు , చేజర్ల సుధాకర్‌రావు మాట్లాడుతు వైద్య మరియు ఆరోగ్య శాఖలు ప్రభుత్వ గుర్తింపు పొందిన మొదటి సంఘంగా ఏపి హంస ఏర్పడి వైద్య ఉద్యోగుల డిమాండ్ల సాధనలో కలిసి వచ్చే మంచి నాయకులను మాత్రమే ఈ అసోసియేషన్‌లోకి ఆహ్వానించడం జరుగుతుందని అన్నారు.

## నిజాయితీ ఓటర్లు..

**మనుబోలు, మే 18, ప్రభాతవార్త** 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు పంపిణీ కీలకమైంది. ఓటు కోసం నోట్లు నాయకులు కుమ్మరించారు. డబ్బును వద్దనే వాళ్ళు ఎవరైనా ఉన్నారా డబ్బు తీసుకొని ఓట్లు వేయకుండా ఉంటారా అనేది ఇప్పుడు జరుగుతున్న వ్యవహారం. చాలా చోట్ల నిజాయితీ పరులు, కొందరు ఉద్యోగులు డబ్బులు ఇస్తున్న వారిని నిరాకరించారు. తాము డబ్బులు తీసుకొని ఓట్లు వేయమని ఖరాఖండిగా చెప్పారు. రాజ్యాంగ తమకిచ్చిన హక్కును డబ్బుకోసం అమ్ముకోమని చెప్పిన కొందరి గురించి తెలుసుకుందాం. స్థానిక కోదండరామపురం సరోజిని స్ట్రీట్‌లో విజయ్‌కుమార్ అనే రిటైర్డ్ లెక్చరర్, హలెలూయా కుమారి రిటైర్డ్ తెలుగు పండిట్ వారి ఇద్దరు కుమారులకు నాలుగు ఓట్లు ఉన్నాయి. మే12న సాయంత్రం అటూ టీడీపీ నాయకులు, ఇటూ వైకాపా నాయకులు వేర్వేరు సమయాల్లో వీళ్ళ నివాసానికి వెళ్ళి ఓటుకు రూ.2వేలు వంతున ఇచ్చేందుకు వెళ్ళారు. వెంటనే ఆ రిటైర్డు ఉద్యోగులు తమకు డబ్బులు అవసరం లేదని ముఖంమీదనే చెప్పేశారు. దీంతో రెండు పార్టీ నాయకులు అవాక్కయ్యారు. ప్రతి చోట అడిగిమరి డబ్బులు తీసుకుంటున్న ఓటర్లు ఉండగా వీళ్ల ఓటుకు డబ్బులు వద్దంటున్నారని వచ్చిన నేతలు ఖంగుతిన్నారు. ఇలాగ అక్కడక్కడ కొందరు ఉద్యోగులు డబ్బుకు ఆశపడకుండా తమ ఓట్లను అమ్ముకోకుండా నిజాయితీగా ఓట్లు వేసిన వారున్నారు. ఇలా డబ్బు తీసుకోకుండా ఓట్లు వేసిన వారిని మనం అభినందించాలి. అలాంటి వారిని గుర్తించాలి.

## గుర్తు తెలియని వాహనం ఢీ..లారీ డ్రైవర్ దుర్మరణం

మనుబోలు, మే 18, ప్రభాతవార్త చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని డ్రైవర్ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం వేకువజామున వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో గుంటూరు జిల్లా దామరపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కొల్లిపార సాంబశివరావు(40) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గుంటూరు నుండి తిరుపతికి రైలు చక్రాల లోడ్‌తో లారీ నడుపుకుంటూ సాంబశివరావు వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద బండి ఆపాడు. ఆ సమయంలో లారీకి ఆయిల్ నింపుతుండగా చెన్నై వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం డ్రైవర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంతో సాంబశివరావు అక్కడికక్కడే దుర్మరణం చెందాడని పోలీసులు తెలిపారు. ఆ సమయంలో ఢీకొన్న లారీని ఎవరు గుర్తించకపోవడంతో ఏ వాహనం అనే విషయం తెలియరాలేదు. టోల్‌ప్లాజా వద్ద సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై అజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## రెచ్చిపోతున్న మందుబాబులు

ఉలవపాడు, మే 18, ప్రభాతవార్త అసాంఘిక శక్తులకు ఉలవపాడు మండలంలో సుదీర్ఘ విస్తీర్ణం కలిగిన కరేడు చెరువు గట్లు అడ్డాగా మారుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా మందుబాబులు రెచ్చిపోతున్నారు. నిత్యం గుంపులు గుంపులుగా చేరి పాగా వేస్తున్న వాళ్లతో పొలాలకు వెళ్లే రైతులు, గేదెలు, మేకలు కాసేందుకు వెళ్లే మహిళా పశుపోషకుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. మరో వైపు స్థానిక రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, కూల్ డ్రింక్ షాపుల వద్ద ప్రైవేటు లేఅవుట్‌ల వద్ద ఇదే తీరు. సాయంత్రం 6గంటలు దాటితే చాలు ఇంటి బయటకు వెళ్లాలంటే భయపడాల్సి న దుస్థితి నెలకొంది. ఆకతాయిలు చేసే చేష్టలతో స్థానికులు, బాటసారులు బెంబేలెత్తుతున్నారు. రోడ్లపైనే మద్యం సేవిస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారికి భయం చెబుదామని ప్రయత్నించిన వారిపైనే దౌర్జన్యానికి ఒడిగడుతున్నారు.

**పోలీసులు గస్తీ ఎక్కడా..?** ఉలవపాడులోని బైపాస్ రోడ్డు, కరేడు రోడ్డు, రిజర్వు కాలనీ, సింగరాయకొండ ఆటో స్టాండ్ వద్ద ఫారెస్టులో రైల్వే వంతెన వద్ద గుంపులుగా కూర్చొని మద్యం సేవిస్తున్నారు. ఆ సమయాల్లో ద్విచక్ర వాహన చోదకులను ఆపి బెదిరించి డబ్బు కూడా కాజేస్తున్నారని సమాచారం. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు వెనుకడుగు వేస్తున్నారు. మద్యం సేవించడంతో పాటు ఆ సీసాలను పగలకొట్టి రోడ్లపై పడేస్తున్నారు. కరేడు, వాక, గట్లపై పదుల సంఖ్యలో సంచరిస్తున్న మందుబాబులు, గంజాయి బ్యాచ్ స్థానికులకు కంటిమీద కనుకు లేకుండా చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు శాఖ ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసి ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈ నెల 20 నుండి శ్రీ సత్యనారాయణస్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కావలి, మే 18 ప్రభాతవార్త :** కావలి పట్టణం రామమూర్తిపేటలో వేంచేసి వున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 20వ తేది నుండి 24వ తేది వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని దేవస్థాన కమిటీ అధ్యక్షులు టి.ఆర్.మోహన్‌రావు, అర్చకులు డి.శ్రీనివాసాచార్యులు తెలిపారు. శ్రీ మదఖిలాండకోట బ్రహ్మాండ నాయకుడు, సఖలాభీష్ట ప్రదాయకుడు, భక్తుల పాలిట కల్పతరువు శ్రీశ్రీశ్రీ సత్యనారాయణస్వామి వారికి వైఖానస ఆగమ విధానమున త్రయోహ్నిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 20వ తేది ఉదయం 8 గంటలకు స్నపన, అర్చన, రాత్రి 7 గంటలకు అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. 21వ తేది ఉదయం 8 గంటలకు ధ్వజారోహణ, రాత్రి 8 గంటలకు శేషవాహనము, ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేది ఉదయం 8 గంటలకు హోమం, 9.30 గంటలకు మోహినీ ఉత్సవం, రాత్రి 8 గంటలకు గరుడ సేవ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23వ తేది ఉదయం 7 గంటలకు పెండ్లికుమారుని సేవ-అభిషేకం, 8 గంటలకు హోమం, 10.30 గంటలకు శాంతికళ్యాణం, సాయంత్రం 7 గంటలకు హోమం, పూర్ణాహుతి, రాత్రి 8 గంటలకు గజవాహన సేవ జరుగుతుందని తెలిపారు. 24వ తేది ఉదయం 9 గంటలకు సామూహిక సత్యదేవ వ్రతములు, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, రాత్రి 7 గంటలకు ఏకాంత సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదు రోజుల పాటు జరుగు బ్రహ్మోత్సవాలలో ప్రజలు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## ఇష్టారాజ్యంగా సిపిఓ వ్యవహార శైలి




**నెల్లూరు అర్బన్, మే 18, ప్రభాతవార్త :** నెల్లూరు కలెక్టరేట్‌లోని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వ్యవహార శైలి పట్ల కలెక్టరేట్‌లోని అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం వెనుక వైపు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయం, వాతావరణ శాఖ వారి కార్యాలయం, జిల్లా ఆడిట్ అధికారి వారి కార్యాలయం, ఏసీబీ కోర్టుకు సంబంధించిన ప్రభుత్వ భవనాల సముదాయం ఉన్నది ఈ సముదాయానికి కింది వైపున చీఫ్ ప్లానింగ్ అధికారి వారి కార్యాలయం ఉన్నది. నాలుగు శాఖలు ఈ బిల్డింగ్‌లో కార్యకలాపాలు సాగిస్తున్నా సిపిఓ మాత్రం తన ఒక్కడికే ఈ కార్యాలయం అనే ధోరణితో ఉన్నారు. ఈ ప్రభుత్వ కార్యాలయాలకు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ సిపిఓ తన కారును వారి కార్యాలయానికి ఎదురుగా అడ్డంగా పెడుతున్నారు. దీంతో ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, సిబ్బంది ఉండడం వలన పలు ఇబ్బందులు పడుతున్నారు. డిపిఆర్ఓ కార్యాలయానికి వస్తున్న పాత్రికేయులు కూడా సిపిఓ కారు అడ్డంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై సిపిఓకు పలుసార్లు చెప్పినా ఆయన పట్టించుకోవడం లేదు. ఇకనైనా ప్రభుత్వ కార్యాలయాలకు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులులేకుండా ఆయన కారును కార్యాలయానికి ఎదురుగా ఉంచకుండాచూడాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## జూనియర్ ఇంటర్ మిగులు సీట్ల భర్తీకి కౌన్సిలింగ్ ఈనెల 21న



**నెల్లూరు టౌన్, మే18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పాత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నడుస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో జూనయర్ ఇంటర్మీడియట్ ప్రవేశానికి మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 21వ తేదీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంఘం గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సమన్వయ అధికారిణి టి.హేమలత తెలిపారు. శనివారం ఆమె జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ ముత్తుకూరు, కండలేరు, బుచ్చిరెడ్డిపాలెం, కోడూరు, సంగం, పెద్దపావని, పుదూరు, సూళూరుపేట, దక్కిలిలలో 2024-2025 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్‌లో మిగులు సీట్ల భర్తీకి బీఆర్ఏజీ సెట్-2024 ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు మార్కుల ఆధారంగా భర్తీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. పైన కనపరిచిన బాలికల కళాశాలల్లో ఉన్న 200 ఖాళీలను 1:3 నిష్పత్తి ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎస్సీ కేటగిరిలో 90నుంచి 19.5 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంక్ 01 నుంచి 10,593వరకు, ఎస్టీ కేటగిరి 58.75 నుంచి 4.25 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 297 నుంచి 21.587 వరకు, బీసీ కేటగిరిలో 80.25 నుంచి 38.75 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 16 నుంచి 2088 వరకు, ఓసీ కేటగిరిలో 74.25 నుంచి 36.25 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 43నుంచి 2635 వరకు, హరిజన్ క్రిస్టియన్ కేటగిరిలో 43నుంచి 22.25 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 1399 నుంచి 8735.2 ర్యాంకు పొందిన బాలికలకు ఈనెల 21వ తేదీ ఉదయం 10గంటల నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం, సంగం, నెల్లూరు జిల్లా నందు కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు. మార్కుల ఆధారంగా కౌన్సెలింగ్‌కు ఎంపిక అయిన వారి సమాచారమును అప్లికేషన్ సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్లకు సమాచారం అందుతుందన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ ర్యాంకు కార్డు, 10వ తరగతి మార్క్స్ మెమో, టీసీ మరియు స్టడీ, ఆధార్ కార్డు, కులం, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రాలతో కౌన్సిలింగ్ జరుగు తేదీ ఈనెల 21న ఉదయం 9గంటల లోపు విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులందరికి సీట్ గ్యారంటీ లేదనే విషయాన్ని గమణించాలని స్పష్టం చేశారు. ఏదేని సందేహాలకే దగ్గర్లోని అంబేద్కర్ గురుకులాల్లో లేదా డీసీఓ కార్యాలయం, నెల్లూరులో లేదా 9030490584, 9494090137, 9885732146 మొబైల్ నెంబర్లకు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

## మాలకొండ ఆదాయం రూ12.75లక్షలు



**వలేటివారిపాలెం మే 18, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకొని పూజా కార్య క్రమాలు నిర్వహించారు.పొంగళ్లు పెట్టారు. తలనీలాలు తీయించు కొన్నారు . మొక్కుబడులు చెల్లించారు తదుపరి ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.తద్వారా సా ్వమివారికి రూ.12,75,827ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తరపూజల వలన రూ.7,900లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ. 28,600లు, వివాహాల నిర్వహణ వలన రూ.1,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.91,700లు,వాహనపూజల వలన రూ.5,280లు, ప్రత్యేకదర్శనం రూ.5,22,600లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.480లు,రూముల అద్దెలు రూ.35,250లు,కవర్లు అమ్మకం వలన రూ.8,700లు,భక్తుల అన్నదానం ద్వారా రూ.3,28,696లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన 2,13,505రూ.విరాళాలు ద్వారా 32,116లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

## వాసవీ ఆలయంలో విశేష పూజలు చేసిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, మే 18 ప్రభాతవార్త :** కావలి వాసవీ అమ్మవారి ఆలయంలో ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) శనివారం జరిగిన అమ్మవారి జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ బాధ్యులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేద పండితులు మంత్ర ోచ్చారణలతో ఆయనను దీవించారు. ఆలయ ప్రాంగణంలో వున్న ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. కావ్య వెంట ఆర్యవైశ్య నేతలు, పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్య యువకులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ వాసవీ అమ్మవారి ఆశీస్సులు అందరికి వుండాలన్నారు. ఆర్యవైశ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో ఆర్యవైశ్యులతో ఆయన మమేకమై అందరిని పేరుపేరున పలకరించి అభిమానాన్ని చాటిచెప్పారు. అమ్మవారి ఆలయంలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళల్ని ఆయన పలకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు సెవెన్ లయన్స్ సభ్యులు, వాసవీ మహిళా మండలి సభ్యులు, వాసవీ అమ్మవారి భక్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**బిట్రగుంట, మే 18 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్-బిట్రగుంట రైల్వే స్టేషన్‌ల మధ్యలో కి.మీ.209/23-25 పోస్టుల మధ్య ఎగువలైన్‌లో గుర్తు తెలియని సుమారు 40-45 సంవత్సరాల వయసు కల్గిన వ్యక్తి మృతి చెందాడు. ఈ వ్యక్తి నల్లని నిండు చేతుల చొక్కా, బులుగు రంగు జీన్స్ ఫ్యాంట్ ధరించి వున్నాడు. కావలి జీఆర్‌పి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకి కొరకు కావలి జీఆర్‌పి పోలీసులను సంప్రదించాలని కోరారు.

## తీర ప్రాంతాలలో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

**కావలి, మే 18 ప్రభాతవార్త** తీర ప్రాంతాలలో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు గైకొంటామని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో జిల్లా ఎస్పీ శనివారం పర్యటించారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ వున్నందున తీర ప్రాంత గ్రామస్తులు అప్రమత్తంగా వుండాలంటూ హెచ్చరించారు. ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి మత్స్యకారులు, గ్రామస్తులు ప్రశాంత వాతావరణంలో వుండాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి ఎటువంటి ఘర్షణలు జరిగినా చర్యలు కఠినంగా వుంటాయన్నారు. పోలీస్ నిఘా వుంటుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావుగౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోన బ్రహ్మోత్సవాలలో ప్రత్యేక వైద్యశిబిరాలు



**వెపినాపి(రాపూరు),మే18ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు మే 21 మంగళవారం నుండి మే 23 గురువారం వరకు నిర్వహించనున్నట్లు వెపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూర్య ధర్మేంద్ర శనివారం తెలిపారు.ప్రతి రోజు మూడు షిఫ్టులుగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలకు వరకు, మధ్యాహ్నం 2 నుండిరాత్రి 8 వరకు, రాత్రి 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు వైద్యశిబిరంలో వైద్యులు, సూపర్‌వైజర్,ఆరోగ్య కార్యకర్త,హెల్త్ అసిస్టెంట్, ఎం.ఎల్.హెచ్.పి సిబ్బంది అందుబాటులో వుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులుతలెత్తినా సేవలు అందించేందుకు సిద్ధంగా వుంటారన్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం 108 కూడా కోనలోనేవుంటుందన్నారు. మంచినీటికి సంబందించి క్లోరినేషన్ డిపార్మెంట్ ముగ్గురు సిబ్బంది వుంటారన్నారు. గోనుపల్లిలోని ఓవర్‌హెడ్ ట్యాంకు ప్రతి రోజు మూడు పర్యయాలు క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగేభక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటులో వుంచుతున్నట్లు తెలిపారు.ఆర్టీసి ప్రత్యేక బస్సులుస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎపిఎస్ ఆర్టీసి బ్రహ్మోత్సవాలలో 150 సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసి రాపూరు డిపో మేనేజర్ అనీల్ కుమార్ తెలిపారు. వచ్చిన ప్రతి భక్తునికి ఇబ్బందులు లేకుండా రావాణాసౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## పుస్తక పఠనం ద్వారా మేధాశక్తి పెరుగుతుంది



**రాపూరు,మే18ప్రభాతవార్త :** ప్రతి నిత్యం పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులలో మేధాశక్తి పెరుగుతుందని రాపూరు గ్రంధాలయ అధికారిణి జె.ధనమ్మ తెలిపారు. వేసవి శిక్షణా తరగతులలో బాగంగా శనివారం ఆమె విద్యార్థులక పుస్తక పఠనం ద్వారా చేకూరే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరు పుస్తక పఠనం ద్వారా సమాజంలో జరుగుతున్న మార్పులు, కొత్త,కొత్త అవిష్కరణలు,ప్రముఖుల జీవిత చరిత్రలు తెలుస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి వేసవిలో గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనంపై దృష్టిసారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సహాయకుడు కె.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## రాపూరులో ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు



**రాపూరు,మే19ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో శనివారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి వేడుకలను శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయం నుండి 102 కళశాలతో ఆర్యవైశ్య మహిళలు పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వాసవి మాత ఆలయంలో 102 కళశాలలోని జళాలతో కళిశాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లెలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేకంగా పూలాంగి సేవ, పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. వాసవీ మాత జయంతి ఉత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ అమ్మవారి ఆలయానికి చేరుకోని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.ఆలయ అర్చక స్వాములు కారంచేటి వేంకటేశ్వర రావు,కారంచేటి రామనాధేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు చేరుకోని అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ,ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ఛైర్మన్ మెంటా నారాయణ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహస్వామి



నెల్లూరు రూలర్, మే 18, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఒకటైన శ్రీ వేదగిరి లక్ష్మీనసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా మూడో రోజు శనివారం లక్ష్మీనరసింహస్వామి హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. నెల్లూరు రూరల్ మండలంలో వెలసిన శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం చెప్పరం ఉత్సవం, ఆలయ అర్చకులు శ్రీ తిరువీధి వెంకట నరసింహారావు, లక్ష్మీ, మావులూరి ఈశ్వరమ్మ ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలవకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామని ఆలయ కార్య నిర్వహణ అధికారి వి. గిరికృష్ణ తెలిపారు. శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శన భక్తులను అలరించింది.

## కనిగిరి ప్రధాన కాలువలో పడి వ్యక్తి మృతి

**సంగం మే 18 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తు జారిప ڈి సంగ గ్రామానికి చెందిన పెంచలయ్య అనే వ్యక్తి మృతి చెం దాడు. పెంచలయ్య కాలువలో పడిని విషయాన్ని చూసిన స్దాని కులు పోలీసులకు సమాచారం అందించారు.ఎస్ఐ నాగా ర్జు నరెడ్డి సంఘటనా స్దలానికి చేరుకొని స్దానికుల సహాయం తో పెంచలయ్య మృతదేహం బయటకు తీసి పోస్టు మార్టరం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



బిట్రగుంట, మే 18 ప్రభాతవార్త బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గుర్రం ప్రభాకర్ 3 లక్షల రూపాయల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని ఆలయ కార్యనిర్వాహధికారి అరవ రాధాకృష్ణ, దాత గుర్రం ప్రభాకర్‌లు శనివారం ప్రారంభించారు.

## దాతలు సహాయం చేయండి



**అనంతసాగరం,మే18,ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల గ్రామానికి చెందిన రాచూరు వెంకయ్య -కృష్ణమ్మ కుమార్తె రాచూరి 15సంవత్సరాల వయసుగల శ్రీవిద్య బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతుంది. సోమశిల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతూ బ్రెయిన్‌ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ అర్ధాంతరంగా చదువు ఆగిపోయింది. శ్రీవిద్య తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తల్లింద్రులు చెన్నైలోని హాస్పెటల్లో చేర్పించారు. శ్రీవిద్య తల్లిదండ్రులు రాచూరి వెంకటయ్య, కృష్ణమ్మలు విలేకర్లతో మాట్లాడుతూ తమ బిడ్డ శ్రీవిద్య బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతుందని నెల్లూరులోని హాస్పెటల్లో చూపించామని డాక్టర్లను సంప్రదించగా ఈ వ్యాధి నయం కావాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందన్నారని తమది పేద కుటుంబమని వైద్యానికి అవసరమైన లక్షలాది రూపాయలు వెచ్చించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమార్తె శ్రీవిద్యను దాతలు ఆదుకోవాలని వేడుకున్నారు. దయకలిగిన వారు 9491341370, 9014539336 నెంబర్లకు ఫోన్ చేసి సహాయం చేయాలని వారు కోరారు.

## ఈ నెల 22న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన



**వెంకటాచలం మే 18 ప్రభాతవార్త :** వెంకటాచలం మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రానున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.22 న ఉదయం 9.45 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 10.40 గంటలకు నెల్లూరు పోలీసు పేరడు మైదానానికి చేరుకుంటారు.11,30 గంటల నుంచి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొన్నారు. జిల్లాలో గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## వేడుకగా శ్రీవాసవి మాత జయంతి



**బుచ్చి మే 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో వాసవి మాత జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళలు సామూహిక వ్రతం చేశారు. బుచ్చి రెడ్డిపాళెం వాసవీ క్లబ్ ఆద్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అలాగే ఆలయానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ కూలింగ్ వాటర్ అందించారు.ఈకార్యక్రమంలో జోన్ ఛైర్మన్ సోల్లేటి ప్రభాకర్, డిస్టిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కారంశెట్టి ప్రసాద్, మరియు వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనివాసులు సెక్రటరీ మాలేపాటి రవికుమార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు,వాసవీక్లబ్ సభ్యులు పాబోలు సుమన్, నారా యణ సురేంద్ర, కాకర్ల ప్రభాకర్, సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు విద్యుత్‌కు అంతరాయం



**కోవూరు, మే 18 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని ఇనమడుగు సబ్‌స్టేషన్ ప్రాంతంలో వ్యవసాయ విద్యుత్ ఫీడర్లకు సంబంధించి నూతన లైన్‌ను ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఇనమడుగు సబ్‌స్టేషన్ పరిధిలోని జమ్మిపాలెం లేగుంటపాడు, ఇనమడుగు,ప్రాంతాల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు ఆది, సోమవారం రెండు రోజుల పటు ఉదయం 3 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ సతీష్ తెలిపారు. ఈ రెండు రోజుల పాటు పై ప్రాంతాల్లో ఉదయం 10 గంల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈ విషయాన్ని ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

## కావలి పట్టణ పరిధిలో పలుచోట్ల పోలీస్ పికెట్లు...నిరంతరం గస్తీ



**కావలి, మే 18 ప్రభాతవార్త :** విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, పోలీస్ అనుమతి లేకుండా చేయకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ పార్టీల నేతలకు హెచ్చరికలు చేశారు. కావలి ఒకటవ పట్టణ సర్కిల్ కార్యాలయంలో వైసిపి, టిడిపి, స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించిన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి ఎటువంటి అలజడులు జరిగినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. కావలి పట్టణంలో మానస హాలు సెంటర్, కావలి పాతవూరు, కృష్ణుడు బొమ్మ సెంటర్, జిల్లా పరిషత్ క్రీడా మైదానం ప్రాంతాలలో పోలీస్ సిబ్బందితో పోలీస్ పికెట్ వేయడం జరిగిందన్నారు. ఇద్దరు ఎస్ఐ స్థాయి అధికారులతో నిరంతరం గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 4వ తేది ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి ఇటువంటి భద్రతా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కావలి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతియుత వాతావరణం వుండేలా 20 మంది స్పెషల్ పార్టీ పోలీసులను ఉన్నతాధికారులు ఇక్కడ నియమించడం జరిగిందన్నారు. అందుచేత రాజకీయ నాయకులు ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ప్రవర్తించేలా తప్ప చట్టాన్ని చేతిలో తీసుకుంటే ఎవరిని ఉపేక్షించేది లేదని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ హెచ్చరికలు చేశారు.

## భక్తిశ్రద్దలతో శ్రీవాసవీ కన్యకపరమేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలు



కలువాయి మే 18 ప్రభాతవార్త శ్రీకన్యకాపరమేశ్వరీ అమ్మ వారి జయంతిని పురస్కరించుకొని కలువాయి వాసవీక్లబ్ ఆద్వర్యంలో శనివారం బజారు వీధిలో ఉండే శ్రీరామ మందిరం నందు వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా కన్యకాపరమేశ్వరీ అమ్మవారి చిత్రపటాన్ని విశేషంగా అలంకరించి అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారి వైభవాన్ని స్మరిస్తు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా చిన్నారులను కన్యకాపరమేశ్వరీ స్వరూపంగా భావించి వారికి అలంకరణలు పూజలు,హారతులు నిర్వహించిన తీరు భక్తులకు ఆకట్టుకున్నాయి. అదే విధంగా కలువాయి వాసవీక్లబ్ మండలశాఖ ఆద్వర్యంలో ఛైర్మెన్ సోమిశెట్టి మహేష్‌బాబు,ట్రెజరర్ ఆత్మకూరు వెంకట హరీష్, కార్యదర్శి గుండ్ల పల్లి వెంకట మనోజ్‌కుమార్ ఆద్వర్యంలో చిన్నారులకు వస్త్రాలు అలంకరణ సామాగ్రి ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో లలితా పారాయణ బృందం మహిళలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు.

## సర్వేపల్లి గడ్డ ఎవరి అడ్డా..?



**మనుబోలు, మే 18, ప్రభాతవార్త :** 2024 ఎన్నికలు సర్వేపల్లి నియోజకవర్గం రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిదా, టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అడ్డా కానుందా అనే చర్చ నియోజకవర్గంలో జరుగుతుంది. సర్వేపల్లి నియోజకవర్గం పునర్విభజన తరువాత అటు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఒకసారి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండు సార్లు గెలిచారు. ఇదే నియోజకవర్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మూడు సార్లు ఓటమి పాలయ్యారు. 2024 మే13 ముందు జరిగిన ఎన్నికల ప్రచారంలో వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరుతో సర్వేపల్లి గడ్డ కాకాణి అడ్డా అంటూ నినాదాలు పాటలు మార్మోగాయి. అలాగే టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి గడ్డ సోమిరెడ్డి అడ్డా అంటూ పాటలు, నినాదాలు హోరెత్తించాయి. వాస్తవానికి రెండు దఫాలు గెలిచి వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వ్యవసాయ మంత్రిగా సర్వేపల్లిని తన అడ్డాగా మార్చుకున్నాడు. నియోజకవర్గంలో కాకాణి తిరుగులేని నేతగా ఎదిగాడు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో ప్రతి వీధి, ప్రతి గడప తొక్కి అన్ని వర్గాల ప్రజల్లో పాతుకుపోయాడు. ఈ ప్రయత్నంలో కాకాణి పేరు చెపితే సర్వేపల్లి గుర్తొచ్చేవిధంగా పేరు తెచ్చుకున్నాడు. అయితే ఈ సారి కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లిని తన అడ్డాగా మార్చుకోనున్నాడని ఆయన పార్టీ నాయకులు ధీమాగా ఉన్నారు. ఇంత వరకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సంక్షోభాన్ని ఎదుర్కొన్నాడని, జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో గెలిచి సర్వేపల్లిని అడ్డాగా మార్చుకోనున్నాడని ఆ పార్టీ నాయకులు బాహాటంగా చెబుతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇద్దరే అభ్యర్థుల మధ్య బెట్టింగ్‌లు మొదలయ్యాయి. ఎవరు గెలుస్తారనే అంచనాలు ఊపందుకున్నాయి. జూన్4వ తేదీ కోసం ఇరు పార్టీల నాయకులు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు.